రాధామాధవ సంవాదము

కర్త:

వెలిదిండ్ల వేంకటపతి.

యస్. అప్పలస్వామి అండ్ సన్సు
పబ్లిషర్సు అండ్ బుక్‌సెల్లర్సు.
రాజమండ్రి.

1949

25156

గౌతమీ ముద్రణాలయము

ఇన్నిసుపేట - రాజమండ్రి.

21-2-49 - 1000.

గీ. నదియొ చతురంగబలములై యతిశయిల్ల, మిల్లమై యున్న వ్రేపల్లె నల్లుకొన్న
ఫలితవనములు కోటలై పరిఘవిల్లు, నందుఁ జెలువొందు నందుఁ డానంద మొంది. 7

క. ఒకపశువుఁ బ్రోచువానికి, సకలఫలంబులును గల్గు సంతతమును గో
టికిమించుపశుగణంబులఁ, బ్రకటంబుగఁ బ్రోచు నతనిఫల మే మందున్. 8

గీ. అతనిపుణ్యంబునన్ లేక యతనిపుణ్య, పత్నియగు యశోదాదేవిభాగ్యమునకా
కృష్ణుఁ డుదయించె వారి కింకేమి తెలుప, జలజనయనునిభక్తవాత్సల్యమహిమ. 9

చ. చిగురులపాదము ల్కళలఁజెక్కుడుప్రేళ్ళు నొయారిపిక్కలున్
జిగితొడ లందపుంబిఱుఁదుఁ జెన్నగుబొజ్జ వెడందఱొమ్ము బా
గగుకరము ల్మనుంగళము సద్దవుఁజెక్కులు నవ్వుమోము తే
టగుకనుదోయి ముద్దుగురియన్ బెరిఁగెన్ హరి యందు బాలుఁడై.

సీ. పట్టాభియోగసౌభాగ్యము ద్దిలకించి, నందుండు సంతతానంద మొందఁ
దొట్రుపల్కులు ముద్దుదొలఁకునవ్వులు గాంచి, మురిసి యశోద సమ్మోద మంద
నవమోహనాంగసౌందర్యంబు భావించి, పసిగాఁపుగుబ్బెతల్ పైఁబడంగఁ
బూఁటపూఁటకు వృద్ధిబొందురూపముఁ జూచి, జనులెల్ల నాశ్చర్యమునఁ జెలంగఁ

గీ. దలిరువలె గోముగై మొగ్గవలెను సోగ, లై యలరువలె మృదువునై కాయవలెను
బెక్కునై పండువలె నెఱచొక్క మగుచుఁ, దేనెవలెఁ దేటయై శౌరి తేజరిల్లె 11

ఉ. అప్పుడు లేఁతప్రాయమున నాడుచు నందునిముద్దుఁ జెల్లెలౌ
కప్పురగంధి రాధ యనుకన్నియ యొక్కయనామధేయుఁ డి
న్నప్పుడె పెండ్లియాడి మగఁడం చని చూడదు వాని వాఁడు నా
యొప్పులకుప్పఁ గన్గొనఁగ నోడును బ్రీడను గొల్లవెఱ్ఱిచేన్. 12

క. వెన్నెలను జలువ పుట్టిన, చెన్నునఁ బువ్వులను దావి చెలఁగినరీతిన్
గన్నియసకలాంగంబులఁ, దిన్నఁగ నొకవింత వొడమె దినదినమునకున్. 13

క. వనిత తనుఁదానె చూచుక, తనలోఁ దా నునుస్సరను విశాఖై తనకున్
దనసొగసునకుఁ దనముచ్చట, కనువైనప్రియుండు లేని యారాటమునన్.

క. తొల్లి తప మేమిచేసెనొ, కొల్లగఁ బసిపాలుఁడైన గోపాలునితో
మల్లాడుచు నెల్లప్పుడు, చెల్లాటల నుండు రాధ జిలిబిలితమిచేన్. 15

క. బాలుఁ డగుశౌరి నెత్తుక, హేలాగతి ముద్దులాడు నేవాళ్ళిద్దు వృథా
కాలక్షేపంబునకును, జాలక రాధాలతాంగి చాలవిరాళిన్.

ఉ. భావిఫలాభిలాషమున బాలుని క్షేమము గుర్తు పెట్టుఁ బె
య్యావులపాలతో జలకమార్చును దాఁ దొడనుంచి యేమిచూ
చేవనినవ్వుచున్ బయటఁ జేఁ దడిదియ్యుచు సిరామరక్షతోఁ
గావుగఁ జక్కఁబొట్టు నొసలన్ ఘటియించి కదించు నుయ్యెలన్. 17

ఉ. నావెలలేనిమానికము నాతొలినోముల పెట్టుపంట నా
దేవుఁడ నామనోరథముఁ దీర్ప జనించినచక్కనయ్య నా
జీవనజీవనంబ యదుశేఖర యించుక నిద్ర పోఁగదే
యో పెదమాయకాఁడ! యని యుయ్యెల నూఁచును రాధ మాధవున్.

గీ. ఏమఱించి కృష్ణుఁ డిండ్లలోఁ జొరఁబడి యున్న పాలు పెరుఁగు వెన్న నెయ్యి
కొల్లలాడుచుండ గోపిక లొకనాఁడు, దొమ్మిగూడి రాధతోడ ననిరి. 19

క. ఉట్లపయి నున్నవెన్నల, చట్టిలను గొంచుఁబోయి సంగాతులతో
నాట్లాడఁదొడఁగె మాత్రితు, కెట్లా కడవెళ్ళునమ్మ యిట్లాగయినన్. 20

క. ముద్దిమ్మని బలిమిని మా, ముద్దియచే నున్నవెన్నముద్దలు గొనె నీ
ముద్దులబాలుఁడు నీ కిది, ముద్దయినన్ గొమ్మమాకు ముద్దటవమ్మా. 21

క. బంతులటంచును జెలిచను, బంతులు బిగఁబట్టి లేదు బంతి యటంచున్
గంతులువైచెను మముఁ గని, కాంతా యిటు లగునె యింతకలవారలకున్. 22

క. మందకుఁ జని తాఁగను మా, మందగమన నాఁగి నీదుమగఁ డెవఁ డనుచున్
గందువమాటల నడిగె, న్నందమె మనజాతి కిట్టి యాగడము చెలీ. 23

క. నీవైన బుద్ధి తెలుపుము, నీవలనన్ గాకయుండె నీమె యశోదా
దేవికిఁ దెలిపెద మనఁగా, నావేళకుఁ బులిమిపుచ్చి యారాధ వడిన్. 24

క. ముద్దిచ్చును గోపాలుఁడు, వద్దను నగయాడుచున్నవార్తలు విన్నన్
గద్దించును లేదన్నను, బద్దించును జాడకున్నఁ బరితాపించున్. 25

ఉ. ఓయి మనోహరాంగ పనియున్నది పోవుదుగాని యిట్లు రా
వోయి మహానుభావ యని యూరక పిల్చును బిల్వ నేమి రా
ధా యని యాతఁడున్ బలుకఁ దా విని నవ్వుచు వేగ నిందు రా
వోయి భుజింపఁగావలదటోయి యటంచు వచించు బాలితోన్. 26

ఉ. పడుచులతోడ నాడ పనిబాలుఁడవా వలదన్న దూన వా
గడములు కొన్ని నేర్చితివి కల్లరి వైతివి కొల్లకాఁడ వై

దుడుకులు సేయసాఁగితివి దొంగిలఁజొచ్చితి వేమి తెల్పినన్
వడిగఁ బరాకుచేసికొని వాకిటి కేఁగెదు పిల్వఁబిల్వఁగన్. 27

ఉ. బుద్ధులు దెల్పఁబోవుగతిఁ బూనుక కన్నులు పుల్మకొంచు నే
ప్రొద్దున లేచి యిండ్లఁబడి పోయెద వమ్మక చెల్ల పిన్నవుం
బెద్దవుఁగావు బువ్వ దినిపించెదఁ జక్కనిసామి రార నా
ముద్దులకృష్ణ రార యని మ్రొక్కుచుఁ జీరును రాధ మాధవున్. 28

ఉ. అల్లఁడ దొండపండు వలెనా యని వాతెర యాన నిచ్చు నీ
కొల్లవె పుట్టచెండు లివిగో యని చన్గవఁ బట్ట నిచ్చు రా
గిల్లి మయూరపింఛ ముడిగేవని పెన్నెరు లంట నిచ్చుఁ బో
కల్లరి యంచుఁ గృష్ణుఁడు నగన్నగి రాధ యదేమిరా యనున్. 29

సీ. తీరుగాఁ గస్తూరితిలకంబు దిద్దుచో, గమకించి చెమ్మోముఁ గదియఁజేర్చు
హాయిగా గంధంబు మెయినిండఁ బూయుచో, బరికించియిక్కువల్ గరగనంటు
మెలపుగా సిగను బూవులదండ చుట్టుచో, బులకించి కుచను వీఁపునఘటించు
హారువుగాఁ గై సేసి యద్దంబుఁ జూపుచో, దిలకించి తనమోముఁ దెలియఁజూపుఁ
గీ. జెలఁగి మాటాడబోవుచోఁ జెక్కు గీటు, బిలిచి విడెం బొసంగుచోఁ బెదవిఁగొఱలం
గదిమి పైఁబడఁ దిగుచుచోఁ గౌఁగిలించు, దమిమనంబున నాఁటిరాధావధూటి. 30

క. కడిమాడ సేయుభోజన, మిడుఁ బిడికిట నిముడుచలువ లిచ్చును బెడఁగా
తొడవులు దొడుగును బడిబడి, గడెగడె కొకవింతసొగసు గావించు హరిన్. 31

సీ. ఎవతెతో సయ్యాట మింటిలోన నటించు, భయపడ నదలించు బైటనుండి
చంటిపైకొక సడల్చి జారుపైఁట పటించి, యేరి బాగని వేఁడు నెదుటనిల్చి
వాకిట మగవారు రాకుండ నిలుమంచు, జలువకోక ధరించుఁ దలుపుమూల
దాఁగనేరవు పల్కుదారి గాదని దూరు, వలదని మురిపాన వద్దఁ జేరు
నాఁడునాఁటికి గోపాలుఁ డీడుమీఱె, తొలుత నూనూఁగుమీసాలతోఁ జెలంగఁ
బదరి మునువలెఁ బైబక్కఁబడఁగ నలికి, బెళఁకు వగఁగుల్కు మనునికి బెదరి రాధ.

క. ఆరాధమనోజవ్యధ, నీరీతుల నిరుగుపొరుగు లెఱుఁగకయుండన్
గారాబు సేయఁ గృష్ణుఁడు, చేరక తా నది పరాకు చేయుచునుండెన్. 33

సీ. తొలుదొల్తఁ బన్నిగాపుఁగులుక గుబ్బెత యొంటి, పాలైనమోము తప్పకయె చూచుఁ
జూపువెంబడిఁ దన్నుఁ జూచి సిగ్గున నిల్వ, దలయూఁచి కోరకల్ దెలియ నవ్వు
నవ్వువెంబడిఁ బిన్ననాటిముచ్చట లెంచి, నను నరయోదయజూప పనుచుఁ బలుకుఁ
బలుకువెంబడి గేలఁ బైఁటకొం గెకలించి, నునుజన్నులాన యొమ్మనకుఁ జేర్చు

25156
2-3-73

గీ. జేర్చి మునిపంట జిగిమోవిఁ జీరనొక్క, నొక్కి సొక్కించి మరుకేళి ప్రక్కఁజేయుఁ
జేసి కనుమాటి యింటికిఁ జేరనగుగు, నాఁగి తనుగానిరీతి తనంతనుండు 34

క. ఆచిన్నెలు నవనవఁగా, జూచాయఁగ విని చలించి ప్రుక్కినరాధన్
జూచి యదేమే రాధా, నాచాయన్ సిగ్గువడెదు నాహరి కనియెన్. 35

సీ. చెంత నీవునులేక చింతతోఁ బవళించి, నిదురబోవుచునుండ నిన్నరేయి
కలలోన నొక్కచక్కనిరాచకొమరుండు, దోఁచె నెవ్వఁ డటంచుఁ దోఁచదాయె
నొకకొంతసేపు తప్పక చూడఁజూడంగ, నీపోలికైయున్న నీవటంచు
రార కృష్ణా యని బారతోఁ జేసాఁప, నేమె రాధా యని యెదురుకొనుచు
గీ. నెనసి యేమేమొ వింతగా నింపొనర్చి, నంత మేల్కాంచి నినుఁగాంచి యదితలంచి
మరిపెమున నిన్నుఁజూడక మోమువంచు, కొంటి నాసిగ్గు నేమనుకొందు నోయి.

మ. అనినన్ బక్కున నవ్వి చిక్కితివి రాధా సాధువే యంచు నం
టిని నీసాధుసమీఁదిప్రేమ వినఁగంటిన్ దుంటవిల్తుంట వెం
టనె యంట న్ననవింటితూఁపు లెద నంటన్ దుంట లింకేల నీ
ధ్వని వాచారసభావభావథవగాథల్ నీవగ ద్దెల్పెడిన్. 37

క. విరిదాఁపఁ దావి దాఁగునె, పరిపరి పలుకేలనిజము పలికితి వో సా
ధర వినమె "సత్యవాణీ సరస్వతి" యటన్నమాట చదువులలోనన్. 38

క. అనిపల్కు కోరపలుకుల కును మెచ్చుచునిన్ని వాళ్ళకును నీవైనన్
మనసెఱిఁగి చిక్కఁబట్టితి, తనుఁ బో యని కృష్ణుతోడఁ దానిట్లనియెన్. 39

సీ. కండచక్కెరపానకంబు గావలెనందు, వదిగోరవేమిరా యంబుజాక్ష
రంగుబంగరుబొంగరాలు గావలెనందు, వవి గోరవేమిరా మదనజనక
యినుకతిన్నెలమీఁద నెక్కఁ గావలెనందు, వది గోరవేమిరా మదనరూప
తోడిబాలురతోడ నాడఁ గావలెనందు, వది గోరవేమిరా యమరవంద్య
గీ. తియ్యనైయున్న యలమోవి తేనె వలతో?
జంటగొనియున్న యలచన్నులంట వలతో?
త్రొక్కఁ దసినపిఱుఁదుల నెక్క వలతో?
జోడువాయక స్త్రీలతో నాడ వలతో?

ఆ. నీకువాడమెల్ల నిన్నరాతిర గంటి, నమ్మ వెల్ల న్నినునమ్మరాదు
నవ్వుగాదు రేయి నాప్రక్కలోనుండి, కలువరించలేద చెలులవెల్ల.

ఉ. అందుల కాసయేని మగవాండ్రపయిం బడి దూరు వొందఁగా
నెందుకు కంటి కింపు నయింతుల నల్గురిఁ బెండ్లిసేయనో

గీ. ఒంటి నెదురైన రాధ యోరోరి కృష్ణ, చాలు తాళు మటంచనఁ బాలు శౌరి
పదుగు రున్నప్పుడే కమాట పైఘటించి, తాళు తాళు మటంచును దనకుఁదాను.

చ. విడు విడు నీకొసంగ నని వేటొక బాలున కొక్క తియ్యమా
మిడిఫల మీయఁబోవ బలిమిం గొని తా మునపంట నొక్కి గ్రు
క్కుఁదురస మాని సిక్కృతు లొగిం జెలఁగం దలయూఁచి చూచెఁ గో
రడెమున రాధికామధుర రాగసుధాధరవీటి సారెకున్. 61

క. ఆముద్దు చూచి రాధిక, యేమంటివి నదేమి చూచితి వన నగి నే
నేను నినుఁ జూచినట్టులు, నీమనసునఁ దోఁచెఁ దలంపు నీవని వేఁడన్. 62

చ. తెలిపెద రమ్మటంచు సుదతీమణి దుప్పటికొంగుఁ బట్టి లో
పలిపడకింటికిన్ దిగువఁ బద్మదళాక్షుఁడు మోడిమానిసిం
బలెఁ జని తెల్పుమంచనిన మంచిది పానుపుఁ జూడుమన్న ని
శ్చలుఁడయి కొంతసేపునకు జవ్వనిఁ దప్పక చూచి యిట్లనున్. 63

ఉ. మొన్ననె తెల్పలేదఁటవె మొన్నటి నిన్నటి పిన్నవాఁడ నాఁ
కొన్నను నీవు భోజనము కోరి యిడన్ వలె నెత్తిపెంచినా
వెన్నఁడు లేనిమాట లిటులేటికి నాడెదు మాటిమాటికిన్
గన్నులఁ జూడు మల్లుఁడను గానఁటవే యన రాధ యిట్లనున్. 64

సీ. పసిబాలుఁ డందునా పరికింప నూరిలో, నీవు జూడని యట్టి నెలవు లేదు
పగఁ గానవందునా మగఁడు నీవే యని, నీరాకఁ గోరని నెలఁత లేదు
విననేర వందునా విద్యలయొగగల్లు, నీ వెఱుంగనిపాటి నీతిలేదు
దయఁజూడ వందునా ప్రియముతో నయముతో, నీవు లాలింపని నెలఁత లేదు

గీ. అన్నిటను జాణవే యౌదు వైన నాదు, కూర్మి నెఱుఁగనిదొక్కటే కొదవ నీకు
నీకు నీయంతఁ దోఁచని నెనరు కలిమి, వచనరచనలఁ దెల్ప నెవ్వరితరంబు. 65

ఉ. పెంచినదాన నంచుఁ దలఁపించెదు సారెకు సారె నీదు ప్రా
పెంచినదాన నౌదు నిది యెన్న రహస్యము మావిపిల్కలన్
వంచనలేక పాదినిడి వారక పోషణచేసి పెంపు గా
వించుట తత్ఫలం బనుభవింపనొ యన్యులపాలు సేయనో. 66

మ. వినరా జావుల కేమి కాముకుల మున్ విన్నాము కన్నాము లే
నినుఁబోలంగలవానిఁ గాన మవులే నీ నేర్పు లోకంబులె

ల్లను గల్పించినధాత భారతికి యేలా లోలుఁడై వాని కై
కొనఁడాయె న్నిటువంటిసామెతలు నీకు న్వాకుఁ గానున్న వే.

ఉ. లేదని యుందినన్ ఫలము లేదని దైవము దూర నేల? నీ
కే దయరాపలేన్ వెనుక నీవె తలంచుక చేరఁదీవలెన్
కాదని పైకొనన్ వరుస గాదని నిన్నెద నమ్మియుంటి నీ
వే దయలేక నన్నుఁ గడ కింతసుఁ దప్పుటఁ జెంతఁ దెలింగితిన్.

శా. ఓహో యుత్తను నంటెసేని నతఁ డాయుష్మంతుఁ డౌనంట నా
యూహాలోకము శోమితాయె నన వేదోక్తంబు గాదందువే
నాహా మంచిది భూమిసామికిని నాలై యుండి యత్తోట సం
దేహంబా యిది వేదమందె వినవా నీమాట నీకే తగున్.

ఉ. ఎన్నఁడు పెద్దవాఁ డవును పెన్నఁడు జాణతనంబు నేర్తు వీ
వెన్నఁడు నామనంబు ఫలియింపగఁ జేయుదు వంచు గోరి నే
నున్నది వల్లిజనుల యుల్లముఁ జల్లగఁ జేసి మెచ్చుకొం
చున్నవవింటివానిపని చూడుము పెట్టుటకా మనోహరా.

ఉ. భూషణభాషితాంగ పరిపుల్లసరోరుహనేత్ర నీకు సం
తోషము వచ్చినప్పుడె నను న్దయజూతువు గాక యూరకే
దోషమటంచు నవ్వితలఁ ద్రోయుదు కొనిక మాన నీవపు
ర్వేషవిలాసమెఘుము ధరించెద యుత్కచపర్వతంబులన్.

క. విను కాకుండిన వేడుక, తనువున నినుఁ జెట్టఁబట్టఁదలఁ చెద నపుడున్
వినవేమిం పాపదయసలం, తనువులకర్మంబా జీవధర్మము దెప్పుమా.

వ. అనిన నబ్బాలికామణికి గోపాలమూడామణి యిట్లనియె.

ఉ. బ్రహ్మకు యెన్నిపల్కెదవు కానివిపోనివి గుంపుసేసి వే
దమ్ములు నీతులుం దగవు ధర్మము శాస్త్రములున్ స్మృతుల్ పురా
ణమ్ములు నీకుఁ జక్కనయినన్ వినువారికిఁ జక్కనౌనె ని
జమ్ముగ బూరివారలకుఁ జాటవలెంగద కాఁదు ముందుగన్

ఉ. మంచితనాన వద్దనినమాటలు నీ కెగబోఁత లయ్యె నా
నంచు ధవత్రివయంబునకు నై వినిన గోలగా దిదేల నీ
కించుకవల్ల నేమి యొకయించుక వాని దలంచుకొమ్మ మ
న్నించుము నన్ను ముచ్చటయు చేసెదనుఁ జాలదె రాధ కామణీ.

ఉ. వెంటనె పాప మేల యవివేకము గట్టెదు నావి గాదు వ
న్నంటకు మన్న అంతులిడి యల్లువిమంచితనంబు లేదు పొ
మ్మంటివి యుత్తమేయుపని కాఱడి లేదనుచేఁ నిజంబు నీ
వంటియభిజ్ఞురాలి కిటువంటివి దుంచి వోకో తలంపఁగన్. 76

గీ. అవనిఁ గాంతలు స్వేచ్ఛావిహార లగుట, తెలిసియే కాదె బ్రహ్మ విధించినాడు
మగువకొక్కఁడె మగవాఁడు మగఁడుగాఁగ, రాధయిది ధర్మశాస్త్రవిరోధముగద.

వ. అనిన గోపాలగ్రామణికి రాధికావధూమణి యిట్లనియె.

క. మహిదేహ సుఖ మెఱుంగక, తపాతపపడి పరసుఖంబుఁ దాఁ గన కిహముస్
నహి పరము న్నహి యైతే, పహాజను యామగనిఁ గొల్వఁ జలమో ఫలమో. 78

మ. గతి వీడఁజూచు బిన్ననాఁడు తమవేడ్కన్ బెద్దలొప్పింతు రె
వ్వతె కెవ్వాఁడు మగండొ కానరు మనోవాక్కాయకర్మంబులం
బతి యెవ్వాఁడని తోఁచె వాఁడె పతిగా భావించు నాలే పతి
వ్రత నాసమ్మత మీమతంబు చెడుత్రోవన్ బోవ నే నెట్టిసే. 79

క. ఒక్కటి గల దైన మనో, వాక్కాయములందుఁ బెద్దవారలత్రోవన్
ద్రొక్కక మక్కువ నొక్కఁడె, దిక్కని దక్కినదియే పతివ్రత తలఁపన్. 80

క. మగఁడు మగండని మగువలు, తగవులు నడపినను గాక తమ రొల్లనిచో
నగుఁ గాదని దండించునె, తగవున ధర్మాసనమునఁ దగి మగఁ డోహో. 81

క. నిను నేఁ గాదన నేమో, యన పెటతును గాని మిగిలినందుల కేదే
ననువారు వీరు నేఁగా, దనఁగాఁ బనియేమి యొకరి కై బ్రతికెదనే. 82

చ. బుడుతవు నీ వసద్దతనముల్ బచరించెదు బుజ్జగించి నే
నడిగినఁ బాపమంచనెర వంతిక నీకుఁ బనేమి నీకుఁగా
బడిబడి బాలనాఁడు మతి పాలను నగ్గిడునాఁడు నుగ్గునుగ్
నడపుచు నేనె పెంతునట నాకు స్వతంత్రత లేకపోయెనే. 83

చ. పలుకుల కేమి యేచగను బల్కఁగఁజాలవు నిన్ను మించి యు
క్తులుం పచరింప నాతరమె తొల్లిటివారలయాడికోలుమా
టలెకద పల్కఁబోయిన నొడంబడికేల్ పనిగావు నాపయిన్
చలమొ ఫలంబొ యేల కరసానలబట్టెదు మాటకింబులన్. 84

ఉ. పాపము పుణ్య మేర్పరుపఁ బొల్పడినాఁడవె నీవు నీకు నీ
పాపము లేల నీకొలుకుఁ బైబడి దీనత నొందజేసె నా

పాపము నిన్నుఁ గూడఁగలభామల కబ్బెను బుణ్య మిందుపైఁ
బాపము పుణ్యముం గలదె భావమునన్ బరికించి చూడఁగన్. 85

మ. ఏ నామాటలు పూర్వపక్షములుగాఁ జేసాడి తోసాడి యా
నా నీమాటలె నిల్పుకొంటివి నటే సిద్ధాంతంబుగాఁ జేసి నీ
తో నింకేటికి వితండవాదముల్ పంతంబు చెల్లెఁ గదా సుగ్రహా
స్థానం బతిని నీవి దెల్పుపలుకే శాస్త్రంబు తర్కింపఁగన్. 86

క. శృంగారవతివి యంటివి, యంగన నడుఁ బ్రేమచేత నానందముతో
సంగీకరించినం దగు, భంగంబున కోర్వఁగలదె భావజ్ఞనిధీ. 87

చ. లలితుఁడ నేను నంచు మొదలన్ జదివించిన దెల్ల నేఁటికిన్
గలిగెను గార్యమై బడినకామినిఁ గాదని వాద వాదలన్
గలుగఁగ సాంద్ర కార్యఁ బడఁగాఁ జదు వున్నదె మాట లేల నన్
సోలపునఁ గూడరా మనసు తీరఁగఁ జల్లనిమాటలాడరా. 88

క. అల్లఁత పైనందులకున్, జెల్లగ నుపకారమొకటి సేయుము నామే
నెల్లఁ గడుఁ గ్రాఁగుచున్నది, చల్లనినీమేన నొత్తి చల్లార్పు మిఁకన్. 89

గీ. నన్నుఁ దాఁకినపుడే నాకు మేను కాఁకలు, నిన్ను సోఁకు ననుచు నెన్నవలదు
నిన్ను సోఁకఁబోదు నిను మున్ను గూడిన, మందపగులతనువులందుఁ గాక.

చ. ఇపుడు మదీయవాక్యముల కేమనవో యని డెందమూరకే
తెపతెపఁ గొట్టుకొట్టెడిఁ బదింబదిగా నిదె చూడు మంచు న
చ్చపలమృగాక్షి లేచి యలసారసలోచను కేలుఁ దమ్మినం
దపుటురమందు మోపుకొని తల్పు బరాలన మూసి కృష్ణునిన్. 91

ఉ. కొబ్బున కయ్యెకున్ దిగిచి గుత్తపుటబ్బురపుబ్బునెబ్బుఱం
గుబ్బ లురంబునం దలమి గ్రుమ్ముచు మెచ్చుచు మోవితేనియల్
జొబ్బిలఁ జాలఁ గాఁగొనుచు సొక్కుచు ముద్దులఁ గొల్లలాడి త
బ్బిబ్బయి కొంతసేపు చెలి ప్రేమ నదేమనుచున్ వచింపకన్. 92

గీ. అత్త మల్లాడునప్పు డయ్యంబుజాక్షుఁ, డూరకుండుట సరిపోలకుంట గాదు
పరవశతచేత నేమియుఁ బదులు పేయ, మనసులోఁ దోచకుండిన యునికి గాని. 93

సీ. మొదలఁ బుక్కిటివిడె మొసఁగి యెంగిలి గాదె, యంచిది మ్మనుచు నిప్పించుకొనును
తాను గుబ్బ లురంబు నాని దోసము ద్రొబ్బు, మంచని కేలంటఁ బట్టించుకొనును
పలుమోవితిప్పారు బదులైనఁ బరివార, మంత కెమ్మోవి నొక్కించుకొనును
పరవశయై ప్రొక్కుమంచిలి నేఁ బెద్ద, నంచని మరల ముక్కించుకొనును

గీ. ఒకట్రి చెలిగోర శౌరి దా నొకటిగోర, గోమరు బ్రాయంపుధనమ్ము లేఁ గొల్లలాడి
రిద్దఱును దోడుదొంగలై యింక మరుని, కేళిలంచంబు సిగ్గునో యీఁగరాదు.

సీ. కనుబొమల్ ముడివెట్టుకొని నీవు నేనంచు, వరుసవెంబడుల పైవాదులాడి
యాయతంబై నిల్చి యటు కేల నొడ్డుక, విరులబంతులతోడ వ్రేటులాడి
యాయముల్ దాఁకి హా యనినొచ్చి కోపాన, మురళించిగోళ్ళచే నఱకులాడి
కెరలి చేపట్టైనఁ గ్రిందు మీఁదయి పోర, విగువుతో సందిక పెనఁగి కూడి
బడలి సొక్కుచు సోలుచుఁ బాన్పుమీఁద, బడుచు లేచుచు మరలఁ బైఁబడుచునుండి
రిద్దఱును గొంతసేపు పెన్నుద్దులగుచు, జిగురువిలుకానిబిరుదు మాప్పిలసంగ. 95

వ. ఇట్లు పెనంగుచు ననంగసంగరారంభమున నిద్దఱుం జొరక యగరుధూపధూపంబుల గుబులుకొను కమ్మకస్తూరితావులం బొనుగువడి కొంతవడిఁ జిత్రరూపంబులపై వడి గదలకుండి రంత నగ్గోపికాకాంతునిం గవయుతమకంబున నక్కాంబుకంధి యిట్టట్టు గొట్టుకాఁడుచు నతఁడు గదిసినఁ గదియనీక యవాంతరలజ్జాభరంబున దాఁపురంబులం బెట్టుచు నటిటు గుట్టునం జిట్టాడి బట్టినం దట్టిపెచి యెయ్యన్యోన్యవం బయ్యెదకొంగుఁ దిగిచి యుబికివచనుమిట్టల కట్టకేలకుఁ గేలుసాచినం బట్టిక చిట్టాడుచు పట్టువిడుపుల చిట్టకంబులను వేగిరింపక యేమఱించి లాలించి కౌఁగిలించినం గృష్ణుండు గదిమియదుముచు, నుదుటునిబ్బెంపుటుబ్బు గబ్బిగుబ్బ లురమ్మునం గ్రుమ్మి సొమ్మసిల హా యని కనుదమ్ములం దేలవైచుచు, మోహంపువగలమోము మోమునంజొనుపవచ్చినం దప్పించి యొప్పక యవ్వల నివ్వలఁ ద్రిప్పియిచ్చిన యొడలం గొబ్బునం జబ్బనఁ జాఱఁగా వాతెరఁ గ్రోలిన నఱగన్ను వైచుచు తొండువడి మునింగి విడువిడుమని విదళించి బదులు తెమ్మని పెదవి మొదలానం బోదివియాని నాలుకచేఁ బైపైఁ దెఱుకుచు, చూడకుమని డాకేలఁ గ్రొగన్నులు మూసి నలకేలఁ జనుముక్కులు పులిమి బలిమిం దక్కితివని నురుక్కనం జొక్కు తేర్పడ నొక్కుచు, మక్కువను గోటఁ సోకులం బొక్కిలి నిమిరి యావ్వలఁ దడవఁగడంగినఁ దడంబడుచు, మెడబలిమిత్రితనంబున మోహారంబుగ దేహంబు లూహించి గొను తెఱంగునకుం గఁలగి కవ్వోగిచి నగుచు, నఖంబులఁ జెక్కిలి వ్రాటుచు, తెమ్మతెమ్మని కమ్మవిల్తుని కేళికిం బయికొల్పిన మెలఁకువలం గవకవలు చెవులం దవులం బోనిపి తనివిదీఱక విడివడక యొడలెల్లం గలయం గరఁగించితి వేడ నేర్చితి? వన్నె తెమాదిఁ పరాకునం బడలితి? వలసితి, విద్దిరా సుఖానందం, విదిరా వింతచందం, బని పయ్యెదకొంగునఁ జెమట తడనెడం దుడుచుచు, బొమలు ముడుచుచు, నన్నుం జూడకుమని చివుక్కునం బయికొని. యంతకంతకుఁ గందుకంబాడు పైవడిం దూఁగాడుచు, మఱియునుం బాతరలాడుకీతులం గులుక్కుచు, నల్లనల్లన లకుముకి

తెఱంగునం గరంగుచు, నప్పటప్పటి కా ముద్దు లద్దంబు నీడలం జూచుచు, నిట్లు సేసిన విధి యెట్లు మఱతురా యని భావవిరహంబునోపఁ గొంతవడి నిశ్చలంబుగ నుండి తలయూఁచుచు, రాలుపువ్వులం గ్రమ్ము చెమటయు జాఱుక్రొమ్ముడియు నెఱుంగక యందందు వింతపిలుపులం బిలుచుచుఁ గంతుసాయుజ్యంబందు చందంబున దనువు లేకీభావంబుగా నంటుకొన ప్రాలుచుఁ బ్రేమాతిశయంబునం జొక్కుచుఁ, గరంగుచు, నమ్మాధవుండు రాధికాపుంభావసంభోగశృంగారక్రీడానందసాగరంబున మునుంగుచుం, దేలుచుండె నంత.

చ. తెలతెలవాఱెఁ జొచ్చె నలుదిక్కులు విచ్చె శుకీపికావళుల్
కలకలఁ గూయఁజొచ్చె మఱి కంతుఁడు విల్ రతిచేతి కిచ్చెఁ దే
టులరొద హెచ్చె జక్కవకుటుంబము విచ్చె సమీరుఁ డంత ప్రాం
తులకు ముదంబుఁ దెచ్చె మది నొచ్చె విటీవిట చోరకోటికిన్. 97

సీ. మినుకుఁజుక్కల గోటి చెనకు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
సొంపుకన్నుల నిద్రసొంపు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
కెంపువాతెరఁ బచ్చికెంపు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
నునుమేనఁ జెలువు గాజాగొక్కు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
గీ. నిన్న మొన్నటివాఁడవు కాదు చూడ, నేఁడ నేర్చితి వీమాట లీవు కృష్ణ!
నాకు నాశ్చర్యమైనది నీకుఁ దెల్ప గూడ దదిగదా నీ వెఱుంగుదువు రాధ!

క. అని యొండొరు లిటులాడుచు, దినదినముల్ గలసి యొరులు దెలియకయుండన్
గనుమూటి తిరుగుచుందురు, కనఁబడినన్ వారి కొంకుఁగాదింతు రోగిన్. 99

సీ. తనమోవి పంటినొక్కుని జాఱుదిక్కున నొక్క, గినుకతో విదళించుకొని మసంగుఁ
జెనగినఁ బోనీక బిగికౌగిటఁ గదింప, విడువిడు మనుచు నల్లడలఁ జూచుఁ
జూపుచెంబడి నొకించుక నీవఁ జనంట, దుదుకు మానవటంచు వెడలఁబోవుఁ
బోవుచో నొడిసి పో పోకుమంచు దమింప, నొడిపిమ్మట జంటనుండ వెఱచు
గీ. వెఱచి వెఱవక తెగువచే వెడలమఱచు, మఱచి మఱవని తలపుచే మగుడఁదలచుఁ
దలఁచి తలఁపనితలపుచే దగులుపడుచు, పడుచుదనమునఁ దిరుగుఁ బైఁబడుచు రాధ

ఉ. కూరిమిఁ గొన్నినాళ్లిటులం గోపసుతుండు చెలంగుచుండి యే
మీర తలంపునం బడెనొ మెల్లన రాధను నిద్రవుచ్చి వా
ర్వారలు కల్లనుం దలిపి రాతిరి వేకువజాము వేళ న
క్రూరుని వెంబడిన్ మధురకుం జని యేదుల నుండె నయ్యెడన్. 101

వ. అనిన నవ్వాలివృత్తాంతంబుఁ జెప్ప ననుటయు.

శా. వీక్షామాత్రఫలప్రదప్రళయకావేరీ మహాపట్టణా
ధ్యక్షా! శంకరపద్మనాభరఘునాథామాత్య గోపాలకా
దిక్షేమంకరసోదరాగ్రజపదాత్మీయాఢ్య! వాఙ్మంజరీ
సాక్షాన్నందకుమారపాదయుగ పూజాలబ్ధ భాగ్యోదయా!

క. గంధేభగామినీకుచ, గంధాంకితవక్ష! భాగ్యకలితకటాక్షా!
బంధురహయసింధురజయ, బంధురనయకీర్తి! వంశ పావనమూర్తీ!

తరల. మధురభాషణ! మంజుభూషణ! మాన్యసజ్జనపోషణా!
కథితపర్తన! కీర్తినర్తన! కాంక్షితాచ్యుతికీర్తనా!
ప్రథితలక్షణ! బంధురక్షణ! భాగ్యదాయకవీక్షణా!
మథితఘోరవిపక్షసార! విమానితస్థిరభారవీ!

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
వెలిదిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతంబైన రాధామాధవ
సంవాదం బను మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

రాధామాధవసంవాదము

ద్వితీయాశ్వాసము

౧. శ్రీమత్ప్రమథసన్నుతధామా! రామాభిరామ! తాండవకృష్ణ
స్వామిపదాంబుజదాసా! శ్రీమగదలరామదాస! చిత్రవిలాసా!

గీ. అవధరింపుము జనకధరాధిపతికి, మదిని సంతోష మొదవ సన్మునితిలకుఁ
డైనశుకయోగి రోమాంచితాంగుఁ డగుచు, నవలికథయెల్ల నిట్లని యానతిచ్చె.

చ. అమరఁగఁ గార్యబద్ధములయందుఁ బరాకయి రాధికామనో
రమణుఁడు కొన్నినాళ్ళు మధురాపురిలో విహరించి యంత భ
ద్రముగ సముద్రమధ్యమున ద్వారకయన్ పురమున్ ఘటించి రా
జ్యమునకు నాథుఁడై సకలసంపద లందుచు నొప్పె నప్పురిన్.

క. కులమెల్లను రక్షించెను, దలిదండ్రుల చెఱలు వాపి తాఁ బోషించెన్
భళి! యిఁకఁ దగదె "సుపుత్రః, కులదీపకః" యనుమాట గోవిందునకున్.

ఉ. ఏవగవారు చేరిన సహించి తనంతటివారి, జేయుచున్
దైవము దాత తల్లియును దండ్రియుఁ దానయి ప్రోవఁగా జగ
త్పావనమూర్తి యా తనకుఁ బావనమాతను గన్నదేవకీ
దేవినిఁ దన్నుఁగన్న వసుదేవుని నాపదఁబాపి ప్రోచుటల్.

మ. పదిరెండేండ్లగు ప్రాయమందు నిటు గోపాలుండు భూపాలురన్
మొదలన్ మీఱఁగనీక లోఁగొనుచు రుక్మిణ్యాదులన్ గన్యలన్
బదియార్వేల వివాహమై సగుణరూపప్రఖ్యమై కన్నవి
న్నదిగా దీమహిమం బటంచు ఘను లెన్నంగాఁ దెలంగెన్ మహిన్.

క. ఈవగ సమస్తభాగ్యము, దైవవశమై నిండియుండఁగా సైఁపక యా
గోవిందుఁడుఁ రాధకయిన్, భావంబిడి కందుఁ గుందు బహువిధ చింతన్.

క. డాయుఁడు వనితామణులన్, మాయం దొకగడియమాత్రమును గను తెప్పల్
చేయఁడు చక్కఁగ భోజన, మీయఁడు తనమనమునమర్మ మెవ్వారలకున్.

సీ. పెనఁగుచో రుక్మిణి మునువలెనీదు మే, నత్త, లేదని పల్కు వలసినవ్వ
కథ దెల్పుమన సత్య గాథ రాదని పల్కు, నదిగాక వినవని యనురుసురను
మరుమాట దెల్ప జాంబవతినా నీకల్ల, వింటలేదని నీరు కంటనించు
రతివేళఁ గాళింది నుతియించుచును నాథ, రాయనఁ బ్రాణాలు హా యటంచు

గీ. బలిమిఁ బరఁతులు పైఁబ్రక్కఁ బడెడు వేళ, నోడుమమాటల వ్యంగ్యముల్ దడబడుటలు
చదురులును సంధి నేర్పులు వెదకిచూడ, రాధ తలఁపైన మదిగుందు మాధవుండు. 9

చ. పయికొని పువ్వుఁబోండ్ల బహుభంగులఁ బ్రార్థనచేసి వేఁడినం
గయికోనఁడాయె శౌరి తనుఁ గానక రాధిక యెంతయుబ్బసం
బయిపొరలాడునో యనుచు నాత్మను జింతిలు నట్టివారికిన్
దయయొకచోట నుండిన హితాహిత యెంతవివేక ముండినన్. 10

చ. ఒకరికిఁ దెల్పరాదనుచు నూరక చింతిలుఁ గొంతసేపు కా
దొకరికిఁ దెల్ప మంచిదని యుద్ధవుతోఁ దెలుపంగఁబోవు నే
నొకరికిఁ దెల్ప రాధ యిటు లొక్కరి కేటికిఁ దెల్పెనంచుఁ దాఁ
దకపికలాడునంచు మదిఁ దాలిమి వీడును వేఁడు దైవమున్. 11

వ. ఇవ్విధంబున బహువ్యథలం బొందుచు నుండునం బ్రొద్దునొక దేవకీనందనుండు తన ప్రాణసఖుండగు నుద్ధవుని కై దండఁగొని మంద మంద చరన్మలయపవమానకంపితాభంగ భంగనటత్కల్లోలినీ తరణీత కలహంసకారండవ ప్రముఖపత్త్రికులగోత్రి కులపత్త్ర వాతోద్ధూతాంబుజాతజాత పరాగరాగకషాయిత కషాయకాసార రంగత్తరంగ కణోద్ధూత జలకణ పరంపరాపరితోషిత మందార మాకంద చందన పిచుమంద కుందసింధువార తాలహింతాల తమాల మాలతీ తక్కోల సాల రసాల చంబు జంబీర ఖర్జూర కరవీర సహకార పున్నాగ నాగవల్లీ మల్లికా పుంజరంజిత నికుంజ పుంజమంజులవివిధ కుసుమ భాసురవాసనాభిరామం బగు నొక్క కేళి కారామంబుఁ జేరి యందు నింద్రనీలసాంద్ర కుట్టిమప్రాంత ప్రవాళ స్తంభసంభూత కాంతి విభ్రాజితజాత రూపమయ కుడ్యనిబద్ధ పద్మరాగచ్ఛవిచ్ఛన్న మరకతశిలామయ ముక్తావితానవిలాస వాసచతుష్కారాంగణ కాంత శశికాంతమయవేదికాతలంబునఁ గూర్చుండి కొండొకవడి యూరకుండి నలుదిక్కులుం గనుంగొని యుద్ధవుం డాయరమ్మని యీమర్మం బెన్నఁడేనియు నీవు వినియుందువే యని గోవిందుండు మందహాస భాసురముఖారవిందుండై యిట్లనియె.

ఉ. ఇద్దఱకెల్ల రాజనయి యెక్కడ లేని ప్రసిద్ధిఁ గాంచి నా
బుద్ధికి నీడు లేదనగఁ బొల్పువహించి తలంప నేమిటన్

బుద్ధుఁడఁ గారయుంటిఁ గద ప్రౌఢత కెల్లను వల్లిగాఁగ నో
యుద్ధవ పిన్ననాటఁ దగు లోకృటి గల్గె జగద్విరుద్ధమై 13

పడుచుదనంబున గొల్లల, పడుచులతో నాడుఁ బాడుఁ బూనికఁ బ్రక్కన్
బడుచు న్నందుని చెల్లెలిఁ, బడుచున్ గ్రక్కొంటి మోహపడుచున్ పేర్కన్. 14

పిన్ననాటనుండి ప్రేమ నెందలఁపోఁడ, గాంచలేదు ? కాంచి పిదలేదు ?
దాని మఱతునన్న ధైర్యంబు గాదవ, రాధ గాంచ ధృతినిఁగోధ గాని. 15

తల్లికిఁ దండ్రికిన్ కన్నులకుఁ దమ్ములకున్ దెలుపంగ గాని నా
యుల్లముగుట్టు గోప్య మిపు డుద్ధవ నీవు వచింపు రాధకే
వల్లవ నంచు రాధమతి యట్టియటంచుఁ బ్రసిద్ధి యుండగాఁ
జెల్లుగ మాకునిద్దరకుఁ జేరక యెగతింగల్గుఁ జెప్పుమా. 16

గడుకముతోడ నొక్కపని గన్నఁ జేసినదో రహస్యమై
యమరదు మున్నె కొంత గొఱయ్యుండ నైన స్వతంత్రమౌనె; వే
దమును మతంబు శాస్త్రమును దైవము లేదని లోకమెంచు; లో
కమున వివేకి లేఁడొకఁడు కాముకధర్మము లూహసేయఁగన్. 17

అరుణసరోజమునుంబడియు నా చెలి యేమిటికింటి వెని నె
మ్మియు నారుణంబు లేను పట్టిదయన్ వలపింపనేదు శృం
గారరసప్రభావములు గన్నియ నా మృపదేశమాయఁగా
నేరిచినాఁడ దాని విడనేర్తు నె నేర్చిన గ్రద మోహ్బనే. 18

చక్కఁదనమెల్ల రాసిగాఁ జక్కఁద్రోసి, కమ్మకస్తూరి మేదంచి కాఁగఁబోసి
చేసినాఁడేమొ పరమేష్ఠి చేతఁ దాని, దాని మెచ్చఁడె చెలిని సద్యానిధైన. 19

భూమి రాతుల మోములఁ బోల్పఁ బనువు, దామరల నెంతు రే పట్టి తామరలను
చెలి సుపాదంబులకు సాటి సేయఁగూడ, దను రాజకరస్పర్శ మందలేమి. 20

కమలగర్భంబులఁ ద్వంద్వంబు గాఁగఁ దాని, పాలిండ్ల కాహా లూమరపోవు పనిఁ జ
బోలఁ గజకుంభములతో సరిపోల్ప నగుని, జనులమనుఁగువ దాఁగడి నోవల నొందు. 21

ఆకృతిక రంధ యనిక దాఁ గోకనూఢి, యుట్టిగంభలమైన నయ్యుండు వదన
తోడలనగఁ జాలు ననిన చోఁ గడమునేమి, యతివ సెంచంగఁదర మెు బ్రహ్మదులకున్న 22

ఉన్నవె సాటువ తెన్నఁగఁ, గన్నియమీఁదఁ దండ మింకఁ గావందంబుల్
మన్ననను మిన్ననను గలిగిన, యన్నాళ్లకు మఱవవచ్చునా చెప్పఁగాఁడా. 23

థగఁ గవులు పక్షపాతము, గ రచింతు రదేమొ కాని గతులకు సరిలా
కరులును ; గిరులును సరులా, గురుకుచములు ; కాంగలేరు గుణసామ్యంబుల్. 24

క. వచియించను రచియించను, బచరించ గణించఁ బంచబాణునితరమా
కచమేచకచకచకరుచి, కుచలికుచము కిచిలికుచకుచకోతగుటన్.

ఆ. క్రోల బుద్ధిగొల్పు కొమ్మరా తెరతోడఁ, బండియున్న దొండపండు సరియె?
చేరఁడేసికన్నులారసి యినుమంత, తమ్మిరేకులనఁగ ధర్మమగునె.

క. కోమలిమోమున కాహిమ, ధాముఁడు సరిగాఁడటన్నఁ దామర సమమా
తామర సమమానప్పుడు, తామరసము గాక తనయధాస్థితి నున్నన్.

క. ఏయెడ నఖశిఖవర్ణన, సేయంగా నొకరివశమె; శేషుఁడు రాధన్
బాయక వేడి నెపంబై, వేయేట్లకిఁ దెలియలేక ప్రేలుచునుండున్.

క. ఆనగు మోమా కనుఁగవ, యానదు మామోవితీరు నా చనుఁగవని
క్కానదగు లొక్కతోడత, శ్యామనిటును ముఱవువచ్చునా చెలికాఁడా.

సీ. అల్లుఁడా రమ్మని యలరించు నొకవేళ, పరాయిగాఁ గైసేయు నొక్కవేళ
దుడుకుచేసినను బుద్ధులు దెల్పు నొకవేళ, మక్కువ ముద్దిచ్చు నొక్కవేళ
కన్నెలతో నాదగద్దించు నొకవేళ, నొంటిగాఁ జదివించు నొక్కవేళ
తచ్చనమాటలఁ దర్కించు నొకవేళ, నూరక నవ్వించు నొక్కవేళ

గీ. పలుచు నొకవేళ నొకవేళ వద్దఁ జేరుఁ, బలుకు నొకవేళ నొకవేళఁ బల్కకుండుఁ
బెనఁగు నొకవేళ నొకవేళఁ బ్రేమఁ గలియు, వలుగు నొకవేళ నొకవేళ నాదరించు

క. ఆనాతిమనసుమర్మము, లే నెఱుఁగుదు నాదుమర్మ మెఱుఁగును రాధా
మానవతి లోకు లెవ్వరుఁ, గానరు మామనసుమర్మకర్మము లరయన్.

చ. తననునగోటితాఁకులకుఁ దాళిన నెవ్వతెపైఁ బరాకు నీ
కని యొకకిన్కఁ దెచ్చుకొని యవ్వలిమోమయి మోడిసేయుఁ గా
దనివిదళించినన్ సఖుప దాయనె నేఁడని చిన్నవోపు రాం
తనివచియింతుఁ గంచుపద వా చెలినెమ్మన మెంచ నద్ధవా.

చ. సిక నునుగోళ్ల దువ్వుచును జెక్కిలి నొక్కుచు నేమియే నొకా
నొకకథ బూతుగాఁ దెలుప నూఁకొనకేను బరాకుగాఁ, బకా
పక నగి యేలరా విఁపు పొపఁడ! యింతినె యింతవింతయే
రక మనుముచ్చటల్ మఱపురా నిఁక రాధిక నెట్లు వాయుదున్.

శా. రారా కృష్ణుఁడ, రాఁగదోయి వరదా, రావయ్య గోపాలకా,
యేరా చుంబన మీఁగదోయిఁ యధరం బీవయ్య నీయాగడం
బేరా, కోప మదేలనోయిఁ యలిగే వేమయ్య, మాటాడరా,
"రారా ర"మ్మని పిల్చు, నెట్లుమఱతున్ రాధావధూటీమణిన్.

ఉ. చక్కని రూపునన్ గోరి జగ్గున నిచ్చిన యట్టి నిచ్చి తా
నక్కము నాఁగ నన్నుం గగారింపుచుఁ జూచినయట్టి యూచి తాఁ
బుక్కున నక్కున్ లేనగి పైకొనఁగా గమకించినట్టి నల్
దిక్కులఁ గానవచ్చెడి మగం దగులయ్యెడిఁ దల్లి పోయెనన్. 35

క. ఆ కామిని యటు నేనటు "కాక కాక పిక పిక" యటన్న విధం
బై కవఁ బాయఁగ వలసెఁ బ, రాకా సామంకఁ జూడరా చెలికాఁడా. 36

గీ. ఇఁక నకల్పనిగిరి నేఁ దపింప, నొకఁడు కరుణింపనున్నాఁడె యీ ర్వలోన
మనము చేసిన ప్రేమ్గిదనుకఁ బోవ వలయు నీవును మైనమె నిలువు మనిన. 37

క. ఇది మంచి దనుచు నుద్ధవుఁ, డెదఁ బొదలుచు మాట నుడ్వనియట్లే యంతన్
బావరి నట రుక్మిణీమణి, యనుమటం బడుములయు లంగు లోగిపఁబడఁగన్. 38

క. మనమాటలు వినరుగదా, యని కొంకుచుఁ గృష్ణుఁ డుద్ధవా చూచితివే
యినుఁడ స్తమింపు పైకరి, మనలం గని డాఁగఁ బోవు మహిమ చెలంగన్. 39

క. దిగఁ డిచి లోకబాంధవ, తగవే నీకేఁగ మనకుఁ దా గది మేలా
పగలారెను నుచుఁ బద్మిని, మొగిడిన కేలనఁగఁ బద్మములు ముకుళించెన్. 40

చ. పొడుమట యాదిగా దనుగపుంజములం దగటార్చి యార్చి తా
వడిఁ బరమాగ దానవుని పైఁబడి పాతపనుండు గ్రుంకె వెం
బడి జగమెల్లనున్ బొడువఁ బైకొను చీఁకటి సోఁకె మూఁకచే
నదరుచు పాత్రశాటి కొడియగ్గి యనం బొదనూపెఁ దారకల్. 41

క. మడిగొన్న కట్టిక చీఁకటి, కడమాపక దీపకళిక లిండ్లఁ జెలంగెన్
వడిఁ దెంట్ల నంటనీయక, పొదనూపిన కనక ముకుళములనగ మిగులన్. 42

వ. అని యివ్విధంబున నవ్వనజనాభుండు గొన్ని ప్రొద్దుపోకమాట లాడుచు, పెండ్లి
చవికలోనికిఁ జని యుద్ధవునిం బనిచి రుక్మిణీ కేళికా గృహంబునకుం బోయి తదను
గుణ ప్రియభాషణంబుల సంతోషంబు సేయుచుఁ దనపయనంబునకు నుపాయంబు
గానక చింతంబు పెదకుచు మనంబున ఘనంబగు పరితాపంబునఁ బొరలుచుండె నంత 43
నక్కడ.

క. తను నిదురఁ బుచ్చి పెకుర, వనరుహనయనుండు చనిన వార్త చిలుకచే
వినుకని విని యారాధిక, ఘనతర శోకాబ్ధి మునిఁగి కళవళపడుచున్. 44

సీ. ఒకరిఁ బిల్వఁగఁ బోయి యొకరి పేరునఁ బిల్చి, నమ్మచెల్ల ! యటంచు మారిఁ దలంచు
నొకటిఁ జూడఁగఁ బోయి యొకటిఁ దప్పక చూచుఁ, దప్పుగా యిదియంచుఁ దనుగణించు

నొకటి సేయఁగఁబోయి యొక్కప్రయత్నము సేయు, మంచిదా యటంచు మదిఁ దలంచు
నొకటి పల్కఁగఁబోయి యొకటి యేమేఁ బల్కు, మోసమాయె నటంచు మోము వంచు

గీ. మారు నందించు నదె తోఁచె శౌరి యంచు, బయలు గబళించుఁ బలవించుఁ బల్కరించు
నిజము గాదంచుఁ గన్నుల నీరు నించుఁ, గలకలను నుంచుఁ గలఁ జెంచుఁ గలవరించు 45

గీ. బయలు వెడలంగఁ జాలదు భయముచేత, నిముడుకొని యుండఁ జాలదు భ్రమముచేతఁ
గలికి యప్పు డోదమునఁ బడ్డ హరిణి కరణిఁ, దొట్రుపడి కొట్టుకాడును క్రొక్కులాడు. 46

సీ. మధుకైటభారాతి మధుర వాక్చాతురీ, నొంటిగాఁ దలఁచుచు నొక్కవేళ
పీతకాంబరధారి యదె వచ్చె నని చేరి, యున్నట్టి బయలూను నొక్కవేళ
పాథోధిశాయిపైఁ బదము పాడఁగఁబోయి, యూరక శోకించు నొక్కవేళ
మనమునఁ బెనఁగొన్న మన్మథకర్మములకు, నుడుకుచు వెతఁ జెందు నొక్కవేళ

గీ. దిక్కులేదని విధి మాఱు నొక్కవేళ, మ్రొక్కి దయఁ జూడు మని వేఁడు నొక్కవేళ
నో యదూద్వహ యని చీరు నొక్కవేళఁ, దా మఱి కలంగి రాధికా కోమలాంగి 47

గీ. మఱియు నొకయింత శయ్యపై మఱవు లేక, బాధపడి గాధ తడఁబడి బడలి నిల్చి
పిల్చి హా యని తాఁ బ్రలాపింపఁ దొడఁగెఁ, గృష్ణు కటు కూర్చి దిక్కునఁ గేలు చేర్చి 48

క. హా కృష్ణ! హా యదూద్వహ!, హా కేశవ! హా ముకుంద! హా గోవిందా!
హా కమలనయన! హా హరి!, హా కమలాహృదయలోల! హా గోపాలా! 49

మ. నిను నా దైవముగా మదిం దలఁతు నీ నిర్ధంపు నెమ్మేను నీ
గొనబుం జెక్కులు నీ సుధాధరము నీకోమైన నెమ్మోము నుం
గని యుప్పొంగుచు నాతపఃఫలముగాఁ గైకొందు నేఁ దయ్యరో
నను నేలా యెడఁ బాయఁజాలితివి కృష్ణా! యెంతనిర్మోహివో. 50

మ. ఒకనాఁ డించుక చూడకున్న నిను నాఁ డూరెల్ల నేనే మొక కం
టికి నిస్సారముగాఁగఁ గానఁబడు; నా డెందంబు నిన్ జూచినం
దుకె ముల్లోకముఁ దాన యేలఁగల సందుకే సంతసంబందు; నేఁ
డకటా యేమియు లేక నీవు ననుఁ గృష్ణా! యింతగాఁ జేయుదే. 51

ఉ. అక్కట యెన్నిముచ్చటల కాసపడుంటి మనంబులోనఁ దా
నొక్కటి యెంచ నైవ విధి యొక్కటి యెంచుట సత్యమాయె; నీ
యక్కునఁ జెక్కుఁ జేర్చుకొన నైతిని నాకిది మోసమాయె న
న్నిక్కము పాయకుందువని నిన్ను దనమ్మితిరా మనోహరా. 52

కదియక నీమవారివలెఁ గన్నులఁ జూచినవేళఁ గొంకనే
పది యిది ప్రొద్దుపోకలవిహారము సల్పిన నింత రాదుగా
మొదలను దూర మెంచవలె మోహము వచ్చెఁ గేమి సేతు హా
మది మదినుండ దేల నిను మాలిమిచేసితి జీవితేశ్వరా. 53

ఆసించి నీవు చేసిన, బాసల నే నమ్మియున్న పసిగోల నయో
దోస మన కింతిలో మది, రోసితి వింతటిదయాపరుండవొ కృష్ణా. 54

అని విలపించి నీవు విడనాడిన నెవ్వరిదాననంచుఁ గా
మిని మొగమందు చేల యిడి మెల్లన యేడ్చును వెక్కి వెక్కి వా
ల్గనుఁగవ వెచ్చనీరు చిఱుకాలువలై యయికంటి నిక్కుచ
న్గొనలను జాఱఁగా మొయి గగుర్పొడువన్ మది తాల్మి వీడఁగన్. 55

అంతఁ జెంపుడుచిల్క యయ్యతివఁ జేరి, యక్క యదియేమి చేసెద వలుకుదీరి
చెలులు వినిరేమొ కెందుకే చింతఁగొంద, వలదు కృష్ణునిపదమాన నిలువు మనిన. 56

కనువిచ్చి చూచి రాధిక, తనువేఁడెడు చిలుకతోడఁ దా నిట్లనియెన్
వినవే చిలుకా కృష్ణుఁడు, తనునొల్లని వెనుక నాదుతను వేమిటికే. 57

ఇల్లెట్టికి మగఁ డెట్టికిఁ, దల్లెట్టికిఁ దండ్రి యేల ధన మేటికి నా
యుల్లునిరూపము కన్నుల, చల్లనఁగాఁ జూడఁగనిదఁ జాలదె చిలుకా. 58

కల్లరి గాఁడు లో నెనయ గల్గినవాఁ డదిగాక వావి చే
నల్లుడు రూపవంతుడు మహాగుణశాలియటంచు నమ్మి నా
తల్లిని దండ్రినిన్ మగని దమ్ముల నన్నల రోసి తమ్ము నే
నుల్లములోన జీవు దనియున్నది కీరమ నీ వెఱుంగవే. 59

వీధులలోన తేవగపు వెన్నెల చల్లఁగఁగాయఁ బూర్ణచం
ద్రోదయమైనరీతిఁ గళలూనినవాని మొగంబె గాదిక
న్నాదిగు తెల్లఁ దీఱఁ గని నాదిగదా తగు భాగ్య మూర నా
మోఁదను స్వామి కెంతదయ మేలుభళా యనుకొందుఁ గీరమా. 60

చందురునిఁజూచి యంతోష మందుచుఁ జెలి, జూచి పొంగుచు మారి నదిఁ జూడలేక
యమ్మలక్కలు మిన్నక యాడుకొంద్రు, కేల కొఱయ్యెనో నిందలు సేమిగంటి. 61

తలమున మచ్చుచల్లిన నిజాలకమునన్ దయవోఁదటంచు నే
దలచితిఁ గొటకీటునుమవాసనకై భ్రమనొంది తేనె లో

పలఁ గలదంచు నాసఁగొని పైఁబడఁ బుప్పొడి రెండుకన్నులం
రాలసిన లేవలేక పడుటొప్పెదతో సరియైతిఁ గీరమా. 62

చ. మది మగి నుండలేక బలియాలిన నామది నాడికొందునో,
కొదవలు గాఁగ నాడుకొనగుంపుల నందునొ, యింత కోర్చు నా
బ్రదుకున కందునో, వెతలఁ బాల్పడజేసిన బ్రహ్మనందునో,
యది యిది యేల నావలపు లాఁడిఁబెట్టిన కోరి నందుమో. 63

ఉ. ఎన్నిటికంచు సేవగతు నిప్పుడు నాతలవ్రాఁత యేమి గా
నున్నదొ యింతయంతుపడ నోర్చినదానికి నింతచందఁగా
నున్నదొ కానిపోనితగు లానిననామది కేమిసేతుఁ గా
నున్నదికానపోవ దని యుండును యుందదు నెమ్మనం బిఁకన్. 64

మ. అనుకోరాదని కాక యోచిలుక! నా కాకోరి యయ్యారెల్ల హో
యనుకాలంబున దేఫలంబొసఁగి యన్యాక్రీనతం జెంది నేఁ
దనుఁ బ్రార్థించినకొద్దిఁ దాబిగియ వంతం జింత నంతంత యిం
తనఁగారానివిరాళిపాలుపడి లోనైయుంటి నన్నింటికిన్. 65

క. నేఁడైన వానియాసల, పోఁడిమి విడనాడి నేను పాలిపడదన్నన్
వాఁడి చెడినాఁడు మారుం, డాగ నితని కేల పువ్వుటమ్ములు విండ్లున్. 66

చ. అనుచు ననంగునింగుతిచి యంగనలన్ మము నొంపఁ గాని యిం
పనుగొలగావు నీయొదలం భస్మముగా మగవారిఁ జేరనుం
జెనకఁగలావె లావుగలచిల్కగుఱ్ఱాని బిరానఁ జేరి నీ
గ్గున బ్రతుకందలంపు మదిగో యిఁక నెన్నకు బంటుపంతముల్. 67

క. దమయంతి రామునింతిని, బ్రమయించినరీతి పట్టిభ్రాంతిని నన్నుం
దమి మందకు మరు లెంచకు, హుమిలించకు పువ్వుటమ్ముఁ గుదిలింప కదన్. 68

సీ. అని యనంగుఁడ నీవు నిన్ననఁగ నేమి, నేమిరీతిని నిలవోఁచె నింగి నిందు
నిందుఁ బగఁజూడు మని మళ్ళి తీవు గాక, కాఁక నను యుందలేవని కలికి యనిరు
పక్షిరాజలము పైబడిఁ మళ్ళి బ్రతుకుదే, లలిఁజూపు నింద్రజాలంబు గాక
యిలఁ జకోరములు వెన్నెలఁ గ్రోలి నెగడుదే, వగఁజూపు కరలాఘవంబు గాక
దినదిన మొకవింతతీరుగాఁ దోఁచెదే, వెదమాపు బహురూపవిద్య గాక
రాహువు మ్రింగఁ గోఁలలు సోఁకి వెదలుదే, వెదవెదఁజూపు గారడము గాక

ద్వితీయాశ్వాసము

గీ. నల్లనైయున్న జగమెల్లఁ దెల్లఁజేసి, క్రమములుంగుని కమ్మతావులిడుగాలి
వేఁచు దేవటి నలుగిడ ఘనుఁడైతి, కేఁడు గాడ్రి నిద్రాసి విడలాడి.

ఉ. అనవరింటికి వాని మతి వెల్గునిగా వెలుగన్న బావు; లా
కానఁ గుమారుఁడున్ జనకుఁడై కదిసి నాగడ; మేనమామగం
దానజనించినాఁడని కలంబుతోఁ దండ్రిని ముంచి బావము శ్రీ
పావన నిండనైనను మృగాంకు మృగాంకునిఁ జేయ మూరకన్.

క. కాదని నిదుమిన్నల, జవన సామీఁద జ్యోతి విమ ప్రాణములన్
లేదనిపించును పంతము, లేదా యొల్లునికిఁ దోషు తే మత్తు వదిన్.

వ. అని యారాధావధూటులకుం గలపింపుదు చెలువం బెసఁగెను.

చ. వనవిలుకాఁడు బోయి; వెల పాకలదాయి; యుదేలపిరి బా
ధను బడఁజాల; నాబువుగదా చెలువా, యొకగాధ లేదుగా
యన "నిను పన్నగాంగి శ్రీరామ సరంగ నరంగ రాగకూరా"
జన విని యంతఁ గెల వెల్ల ఉల్లన మూయున రివ్వరా యున్.

క. ఇవ్వగల రాధికామణి, కివ్వగలం బోగులఁజేలు కెవ్వుఁడఁ బతిగన్
దివ్యని మాగోపాలుని, దివ్యము కేఁ దొడి తేర్చి కన్నెంకవుగా.

గీ. అటులపలుకులాడుచుఁ గృష్ణుఁ డందరికి యుల్లసు, వచియు నాటన్ను విటవిట నాడుంగా
బ్రమసి వెదకెదు గాక నిదవ మనంబు, కదలకున్నని నిచెంతఁ గంటి కేమ.

వ. అనినవిని నవ్వి యవ్వలాసినిలకుం దిట్టనియె.

చ. వలదివిపాయ చేరా; పరిపాలలలో నగుబాటు గాఁగ నా
వలెఁ జరియించినే; యొకరివంటుల వేచెద తోడ, దాని నా
తలనిటు వ్రాయఁగానెగా; మైవడు మాటలఁగ నాయమామ; కేఁ
దొలిమి యి కేమిచేయు తెటునోదిటినో యుదిగంటి నిర్చుయున్.

ఉ. కంటికి నిద్రరాదు చెలువా! కలవాలము వేఁడాలి నీ
వంటియనుంగుఁ గల్గి తగవా మగవారలఁ బాసియుండ నా
కొంటిగ నుండి నిన్నమనసోవ; నడుమ యుయు వెల బాసి; నీ
వెంటనె జంటచేసికొనవే; వదనె వదలివాలిగా,

క. నీకుం గలిగిన కొర్కెలు, నా కడనే నాయుండఁగా, నా కొప్పనెవే
మైకగని యుందిరాదము, లేదాయని నీ మ్రొలమాడ నిలువరా వలదా.

క. పాపమ్మనవలె ; నన్నెరుఁగ, బొమ్మనవలె ; నీవు పోయి పురుషోత్తముతో
రమ్మనవలె ; దేహమునీ, సొమ్మనవలె ; విడువవలదు సమ్మానదలయున్. 81

మ. తను భోగింతుఁ, దను వ్వరింతు ననుచింతం గాదు నా యింక నా
పని నాకేటికి ; సిగ్గుచేద తొలుతన్ బ్రాయిండి యిల్లాలిఁ గా
పునుగాఁ జేసి తుదిన్ ద్యజించి తిరిగే పుణ్యాత్ముఁలం జూచి నం
తన చాలున్ ఫల ; మీశ్వరేచ్ఛ యెటులైనం గాని యామీఁదటన్.

మ. తనపేరుం దనపల్కులుం దనవగల్ తా నాఁడుదం జేయుచు
న్ననయు న్నెమ్మది నాఁటియున్న దిఁక మానంజాలఁ జింతాభరం
బున డెందంబున గొర్కుటన్ విరసమున్ బుట్టించి పోఁ గాని ర
మ్మనవే యెల్లనివాని కేల యితర వ్యాపారచాతుర్యముల్. 83

ఉ. ఇంగితమెల్లనుం దెలియ నెంతయు జాణవు నీవు ; నీవత
స్సంగతి యేరికిం గలదె ; నన్నుతిగా దిది శౌరి జేను ను
ప్పొంగుచుఁ గూడినప్పటికిఁ బొల్పుగఁ దోఁచును నిన్ను మెచ్చఁగా
బంగరుచిల్క ; నిన్నిపుడు పల్కఁగ నేర్తునె పేదపల్కులన్. 84

గీ. అనుచుఁ దనచేతి వ్రాలఁ బద్యములు రెండు, వడిగ లిఖియించి కెల్కులనదుతు నుడిచి
చిల్క ! నీ కేమి దెల్ప నీచిత్తమిఁకను, దనదు భాగ్యము పోయిరమ్మనుచు నంప. 85

కం. గనమున కెగసి మధురా, నగరముఁ గని యచటఁ గమలనాభుఁడు లేమిన్
దగఁ దెలిసి ద్వారకాపురి, డిగి యచ్చటింగరు సొచ్చి డెందం బలరన్. 86

క. తమకమున భోజకన్యయుఁ, గమలాక్షుఁడుఁ బదుకటింటఁ గదగొని యుండన్
సమయము గాదని యచ్చట, నమరిన చిలుకలను గూడి యాడుచు నుండెన్. 87

వ. అంత. 88

మ. తరుకుంకంతపుఁ జెక్కడంపుఁ బనినిద్రాజాలు వాకింబొ
మ్మలు వల్వంకల మాడిగంపునడగుమ్మల్ గాఁ బసుల్ సేయఁగాఁ
గులుకుం బచ్చలకొల్మ వంచమపయిన్ గోపాలుఁ డారుక్మిణీ
లలనారత్నముతోడఁ గూడి పాలయల్కన్ మార్గంగం బొసఁదన్.

మ. చిలుకం జూచి బిరాన లేచి నగుచున్ జేసాచి రా రమ్మరా
ముల గారాబు మిటారి చిల్క యన నెంతో వేగఁ బాదాంబుజం
బులపై వ్రాలఁగ గేలిపై దిగిచి యుంపుల్ గుల్క ముద్దిచ్చి కెం
గ్కేలఁ జక్కంబడదువ్వుచు న్నిజపృథాంకంబందు లాలించుచున్. 90

క. నందయశోదలు పరమా, నందంబున నున్నవారె ? నను దలఁచెదరే
యందలిమనవారందఱు నే ? గొందఱు నన్నెపుడు దూఱుకొందురె కినుకన్ ? 91

ఆ. చిన్ననాఁటనుండి నిన్నుఁ బ్రేమారఁగాఁ, బెంచుకొన్న రాధ యించుకంత
తడవు నీదు నాఁడు దాఁచిపోసి దమ్ములఁ, జెంత నీయ జేసి కాంత కలదు. 92

క. అని వనజాయతలోచనుఁ, డని విని యింకెంతగాని యానందముతో
నొన చింత లేకయుండినఁ, జన నగుచే దూరుచు మదిని సంభ్రమ మొప్పన్. 93

ఉ. ఓమునినాథ ! గోము ఘనుఁ డ్డీను దేవరవారు పూర్గ్వనిం
వాసనపట్టభద్రబిరుదాంకమహోన్నతుఁడై ధరిత్రిపై
వ్యాసలసత్కృపాటపను భాధిపశక్తి లూడిగంబులా
వాసలఁ జేయుచుంటఁ గనినంతను నింత ముదంబు గల్గెడిన్ 94

ఉ. అన్నియు నుద్ధరించెదవటంచు నటించినదాని కేమిపో
రెన్నిల కొక్కసారి కొంగ దించుక చూపినఁ జాలు నేల యీ
యున్నిక లంచుఁ గొందఱు నిజేచ్ఛల దూఱుటదెక్క నెవ్వరున్
నిక్కము పాటివారఁదని గణించెదరే యదువంశభూషణా. 95

వ. అని పలికిన. 96

క. ఇవ్విధమున మునిమణి విన, మువ్వురు స్త్రీ లనదువెనుక ముందుకులు గాగా
ముమ్మడి నలుమడి కోపము నెమ్మదిలోఁ బొడమ రుక్మిణీమణి యంతన్. 97

సీ. జాతివనోపవ్యగో జెదిరి జాతివపావుటబట్టుతో దిగం
జాతిసైటతో నోలుగజాతివనీవికతో నోకింతగా
జాతివసామ్యుతో జెనుట జాతివనస్త్రువిభొట్టుతో ముడిం
జాతివపూలతో నోదలు జగ్గుముదన్ దడి లేచి దిగ్గునన్. 98

గీ. లేచి తనబోంట్లమీదను లేనికోప, ముంచి గుప్పించి పిలిచి గద్దించుకొనుచు
సైగగా బోవ దన కెది సైక గాఁగ, శౌరి యునిమునినగవుతో నూరకుండె. 99

గీ. చిలుక కద వాదినీకేల చిన్నబోవ ? కాంత లేదిది ; నీకు బనేమి ; యొకరి
ప్రకృతి గావని మూన్పంగ శౌరి దవళమె ?, చెలియు రేమను నవ్వాల దెలుపుమనిన. 100

వ. చెలియ కేమియున్నది విశేషము లయ్యెడ నెన్న మాటికిన్
దెలుపగ నేనటయ్యె జెలిచినర జూచిన గృష్ణ కృష్ణ ; యా
పాలతుక యేమిభాగ్యములం బొందెడిదో తెలియంగరాదు ; వే
ద్యకలగనిర్దయునీదుసరసుఖంబున దల్పగరాదు తద్వ్యథల్. 101

మ. ఘనయోగీంద్రునిగతి నేమివినివజ ; కంసోయిఁ దా నేమిగ
నన్ను ; నెమ్మనున నేమిసోఁకినను ; కృష్ణా ! దేవకీనందనా !
యనిపల్కన్ ; జెలి ప్రేమ నేమనుదు నాథా ! హా హా మోహహోహో ; న
మ్మన మారార ; వికార మందఁ దిరా మందారపుష్పాశ్రితిన్ . 102

క. ఆపదఁతి చేతఁ బెరిఁగిన, పాపంబున నాదుపక్కఁ బ్రత్యక్షము గా
నోప దయిన నీసేవలు, ప్రాపించుటఁ గొంతికొంతి పాటింపఁదగున్. 103

చ. ఘనకుచపాళి పాళి నినుఁ గస్తురిచేఁ గొనగోటఁ ప్రాసి యి
య్యనువున నెన్నఁ గందు నకటా యనుచున్ దలపోసి పోసి పె
ల్చనికనునీరు పై పయిని జాఱఁ గంబుల నాని చేడుము
క్కున విదళించి యొంతఘనమాయెను జీవమటంచుఁ జింతిలున్. 104

క. ఇక్కమ్మలోన నేమో, గ్రక్కునఁ దా వ్రాసి యొసఁగెఁ గైకొను మనుచున్
చెక్కుల నుంచినపత్రిక, ముక్కున నెదలించి శౌరిముంగల నిడియెన్. 105

క. పురుషోత్తముఁ డాపత్రిక, నిరుకేల నహించి మొదల నీయ వటంచున్
మురియుచు గన్నులనొత్తుచుఁ, దఱచుగ దలయూఁచి చదివి దానిట్లనుచున్. 106

చ. సకలగుణాభిరాముఁ డగుశౌరికి రాధ నమస్కరించి మి
న్నక యొకవిన్నపంబు ; నిను నమ్మినవన్నియునున్ ఫలించె న
త్తకు మగఁ డల్లు డంచును వితావిత తేంకుఁ కెర వట్టియా
డికలివి యేల నాకు నగడేడ నడి మాన్పుము మేలు నీకగున్. 107

వ. అని చదువుకొని తద్భావంబులు పలుదెఱంగులం బరికించి వాత్సల్యంబును ముగ్ధతనమును ప్రౌఢతనమును వ్యంగ్యంబుగఁ దోఁప వింతయుఁ జింతయు దొంతరగా నంతరంగంబునం గదురఁ గొంతవడి యూరకుండి యవ్వలం గనుంగొని యందు. 108

క. ... ... నిను మది మఱవను
... ... నను నెఱ మఱచి కినియకు నాపై
... ... కనికరం ముంచర
... ... యని తలఁచినపుడె యొనపెద ననరా. 109

(ఇది నష్టచతుష్పాదకందము.)

వ. అని చదువుకొని యది గణబద్ధం బయ్యును బద్యంబు గానివిధం బేమి యని యూహించి యస్తవ్యస్తమంబు ముందువెనుకల రచియించి పరిత్యాగలోభంబున మస్న

మంటలు ప్రాణములు మానంబును దలంచుకొన నెంచుకొనిరియని తాను పొసఁగించి
యడిరయే నాలుగు విధంబుల నిట్లనుచుఁ జదివె. 110

క. కృష్ణా నిను మది మఱవను, కృష్ణా నను నెనరు నుంచి కినియకు నాపైఁ
గృష్ణా కనికర ముంచగ, కృష్ణా యని తలఁచినపుడె యొసఁగెద ననరా. 111

క. కృష్ణా కనికర ముంచగ, కృష్ణా యని తలఁచినపుడె యొసఁగెద ననరా
కృష్ణా నిను మది మఱవను, కృష్ణా నను నెనరుమంచి కినియకు నాపై. 112

క. నిను మది మఱవను కృష్ణా, నను నెనరుమంచి కినియకు నాపైఁ గృష్ణా
కనికర ముంచగ కృష్ణా, యని తలఁచినపుడె యొసఁగెద ననరా కృష్ణా. 113

క. కనికర ముంచగ కృష్ణా, యని తలఁచినపుడె యొసఁగెద ననరా కృష్ణా
నిను మది మఱవను కృష్ణా, నను నెనరుమంచి కినియకు నాపైఁ గృష్ణా. 114

క. అని చదువఁ బొగడి కృష్ణుఁడు, మనమున సంతోషమంది ముద్దుగఁ బలుకన్
గనుఁగొని ప్రక్కనఁ జను ముద్దు, ననువుగ నే చెప్పె వత్తు నని తెల్పఁదలఁచెన్. 115

గీ. మొదలఁ బదినేలకేరము ల్సేయుచున్న, నేను నేఁ డింక నేమన్న నిక్కముగను
రాధతోఁ దెల్పు మిఁకఁ బాట "రమణి చెప్పి
నీదు పదమాన వచ్చెద నిజ" మటంచు. 116

క. అని మాటలు వ్రాయుచుఁ గని, వినయంబునఁ గొని కుసుంబు వినువీథి వడిన్
జనుదెంచెను ప్రీతి ప్లవము, మనుపత్రికనపక్షుపాతిమును గనుపింపన్. 117

గీ. పన్ను చిలుకఁ జూచి పరిత దిగ్గున లేచి, జార చూచి తిరిచి గారవించి
పోయినట్టి పసుపు వోయి పండి యున్నఁ, బండుపండు నెఱుపు పండు గనిన. 118

క. ఇంత మొగ మంత చేసుక, యెంతెంతటి నిష్ఠులానందముతోఁ
గొంతవడి యూరకుండి త, నంతనె రాధిల్లఁ జూచి యంగన పల్కెన్. 119

ఉ. కంటివె కన్నులార నవకంతునిరూపము ; వీనులారఁగా
వింటివె వానిమాట ; లొకపెంపడి నైనను నన్ దలంచునా ;
యంటివె కృష్ణ కృష్ణ యని ; హా శుకమా ! పొడఁగంటి నీవు మా
వంటియదృష్టహీనులకు వానిగనుంగొను భాగ్య మబ్బునే ? 120

క. ఉన్నాఁడా గోపాలుఁడు ?, విన్నాఁడా నీదుమాట ? వేడుక వచ్చె
నన్నాఁడా నీతోడను ?, మన్నాఁడా యెద నిన ముద్దుపతోడన్ ? 121

ఉ. ఏమనె నేమిపల్కె నిను నేమనిపంపెను నన్ను దూఱెనో
రామునినో పరాకిడెనొ రాజులయేలిక కృష్ణమూర్తి నా

స్వామి ముకుందుఁ డచ్యుతుఁడు వారిజనాభుఁడు శేషశాయి న
న్నేమని ; నేమి చెప్పుమని ; నేమని పంపెను ; విన్న నేమనెన్ .

క. అదియుండె నేను వ్రాసిన, పదపద్యములేఁ జదివి భావముఁ గనెనా
మది యేమి పంపెఁ దన్నని, పొదలుచు నాలేఖఁ గొనుచుఁ బొలఁతుక నగుచున్.

క. పత్త్రికల వ్రాయుజాణవుఁ, బత్త్రికలను వ్రాయరు జీపుప్రేషి యటంచున్
బత్త్రికఁ జనుగవపై విడి, పత్త్రిక్రము సొమ్ముఁ దన్ము సత్రిక యనుచున్.

ఆ. చిలుకతోడఁ గొంతసేపు మాటాడును, మొదలుకొనిన నాఁగ మొదలు గాఁగ
నాల్గుచరణములును నాలుగు విధముల్, తనదుపద్య మిట్లులనుచుఁ జగిని.

క. తలఁచినఁ గలపెడ రాధా, తల పసుపురుకరములను దలఁకక రాధా
నెల విడఁ దలఁపకు రాధా, కలచిల కలపలుకులను గలఁగకు రాధా!

వ. అని చదువుకొని తచ్చాతుర్యంబునకు మెచ్చుచు నీపాటికెట్టెట్లుంటిన్నదే యశోదా గర్భరత్నాకరరాకాసుధాకరున కని తనపెంపుడు చిలుకను ప్రియంబుదోలఁక దువ్వుచు నీవల్లనుల్లం బీపాటిచల్లఁదనంబున నుల్లసిల్లె. శుకకులరత్నాకరరాకాసుధాకరా ! ద్వారకాపురం జేరగనే నుండె నందలి వింత లేనందంబున నుండె నందు గోవిందుం డేయందంబునఁ గొలువై యుండె నంతయుఁ దెలియఁ బలుకవలయు నని రాధికావధూతిలకంబునకు ముద్దుచిలుక యిట్లనియె.

సీ. అష్టదిక్పరిచుంబితాభ్రంకషవిచిత్ర, గోపురం బలద్వారకాపురంబు
మహిషదాంభోజాతమణిమయమసాలీయ, నూపురం బలద్వారకాపురంబు
సకలవైభవభోగసరణిపరాజిత, గోపురం బలద్వారకాపురంబు
కమలాంబకునిఁ గన్నకమలాలయకు నుండఁ, గాఁపురం బలద్వారకాపురంబు

గీ. నీలపద్మమహాపద్మనిరుపమాన, విజయకరశంఖవరకుందవినుతమకర
కచ్ఛపముకుందశోభితఘనలసదల, కాపురం బగు నలద్వారకాపురంబు.

చ. పురవరసౌధవాటముల బోటులపాటలఁ జంద్రకాంతముల్
గరఁగి ప్రవాహముల్ దివిముఖంబున రా వినువాఁక యంచుఁ ద
త్తరమున వేకువన్ సురవితానము తానము సేయఁ గ్రుంకుచో
“ హరిరో హరీ ” యటంచుఁ బరిహాసము సేయుదు రవ్విలాసినుల్.

చ అల రెడివీటివజ్రమయహర్మ్యరుచుల్ దివిఁ గప్పఁ బిల్కులో
